


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 9 డిసెంబర్ 2025 10 పేజీలు


### ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు

## కట్టుదిట్టంగా నిర్వహించాలి..

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నరసింహారెడ్డి తో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో డిసెంబర్ 9న రెండవ విడత ఎన్నికల సిబ్బందికి, డిసెంబర్ 12 న మూడవ విడత ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్గించాలని, ఆ సమయంలో రిటర్నింగ్ అధికారులు ఎంపిడిఓ కార్యాలయం వద్ద అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న జరిగిన మొదటి విడత పోస్టల్ బ్యాలెట్ మొత్తం సుమారు 68 వరకు వచ్చాయని తెలిపారు. ప్రతి మండల ఎంపిడిఓ కార్యాలయంలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం (మిగతా 2లో)





### గుడి చెరువు

## మట్టి తరలింపు సక్రమమేనా ?

### - జయవరం శివారు ప్రాంతాలకు తరలించడంపై సందేహాలు
### - పారదర్శకతపై స్పష్టతనివ్వని అధికారులు
### - ప్రశ్నించిన పాత్రికేయులపై టిప్పర్ యజమాని దౌర్జన్యం

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఆలయ అభివృద్ధి పనుల కొనసాగింపులో భాగంగా గుడి చెరువు నుండి భారీగా మట్టిని తీయడం జరుగుతోంది. తీసిన ఈ మట్టిని జయవరం గ్రామ శివారులోని ప్రాంతాలకు తరలిస్తున్నారు. అయితే ఈ తరలింపు సక్రమమా, అక్రమమా అన్న సందేహాలు స్థానికులలో వ్యక్తమవు తున్నాయి. ఆలయ అభివృద్ధిలో భాగంగా తీసిన మట్టిని నిలువ చేయడానికి ప్రత్యేకంగా కేటాయించిన స్థలంలో మాత్రమే నిలువచేయాలి.నిబంధనలకు విరుద్ధంగా ఇతర గ్రామాలకు మట్టి తరలించడంతో పలు సందేహాలు వ్యక్తమ వుతున్నాయి. అధికారుల ప్లానింగ్ లోపమా..? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మట్టి తరలింపుపై వివరాలు సేకరించడానికి వెళ్లిన పాత్రికేయులపై టిప్పర్ యజమాని ద్విచక్ర వాహనం తాళం లాక్కొని దాడికి (మిగతా 2లో)

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

### - పోస్టల్ బ్యాలెట్ కేంద్రం తనిఖీ
### - ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన




**సూర్య, వేములవాడ**

గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో వేముల వాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలి ంచారు. ఆయా కేంద్రాల్లో కల్పించిన వసతు లపై ఆరా తీసి, అధికారులకు సూచనలు చేశా రు. పోలింగ్, కౌంటింగ్ కు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలోని (మిగతా 2లో)

### ఇసుక లారీల దుమ్ముతో

## ప్రజల హాహాకారాలు...

### - పట్టించుకోని కాంట్రాక్టర్లు.... - అధికారులపై ప్రజల ధర్నా...!

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం పరిధిలోని కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాల మీదుగా మానేరు నది నుంచి ఇసుక రవాణా చేసే లారీలు రోడ్లపై దుమ్ము దులపడం, ధూళిని ఎగదన్నడం వల్ల ఆ ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “చెవిటి ముందు శంఖం ఊదినట్లు” అన్న సామెత చందంగా కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా (మిగతా 2లో)





## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

### - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల (మిగతా 2లో)

# ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలి..

(మొదటి పేజీ తరువాయి)

6 గంటల వరకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల బ్యాలెట్ పేపర్లతో రిటర్నింగ్ అధికారులు సిద్ధంగా ఉండాలని, ఫారం 14, ఎన్నికల విధుల ఆర్డర్ కాపీ తో వచ్చిన సిబ్బంది వివరాలు ఓటర్ జాబితాలో పరిశీలించి, వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే సమయంలో బ్యాలెట్ పేపర్ వెనకాల సంతకం చేసి ఇవ్వాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ, నిబంధనల పై రిటర్నింగ్ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలని లేని పక్షంలో సిబ్బంది నుంచి సరైన పద్ధతిలో పని తీసుకోవడం సాధ్యం కాదని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందు రోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభం అవుతుందని, కౌంటింగ్ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని, ప్రతి ఓటు చాలా కీలకమైన అంశం గుర్తుంచుకోవాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలని అన్నారు.పోలింగ్, కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎంపిక పూర్తయి, ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి డిపాజిట్ చేసే వరకు రిటర్న్ అధికారుల, ఎన్నికల సిబ్బంది పూర్తి బాధ్యతగా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్, కొత్తపల్లి, జూగుండ్ల తదితర గ్రామాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే గత బీఆర్ఎస్ పాలకులు చేయలేని పని చేసి చూపించగలిగిందన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అధికార పక్షానికి చెందిన వారిని సర్పంచులుగా



గెలిపించుకుంటే గ్రామాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాలకు మోసపోకుండా అధికార పార్టీకి చెందిన వారినే సర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో తిమ్మాపూర్ సర్పంచ్ అభ్యర్థి గంకిడి లక్ష్మారెడ్డి , రామకృష్ణ కాలనీ అభ్యర్థి దావు సుజాత – సంపత్ రెడ్డి, ఇందిరానగర్ సర్పంచ్ అభ్యర్థి సుంకె నరేందర్, కొత్తపల్లి సర్పంచ్ అభ్యర్థి గోదరి లక్ష్మీ %-% రాజమల్లు, నేదునూరు అభ్యర్థి రెడ్డిగాని విజయ రాణి %-% రాజు, లక్ష్మీదేవిపల్లి అభ్యర్థి నీలం చంద్రారెడ్డి, రామా హనుమాన్ నగర్ అభ్యర్థి వడ్లకొండ లత తిరుపతి, జూగుంట్ల అభ్యర్థి పురం నర్సమ్మ, , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, పోలు రాము, రమేశ్, అనిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

# పోతారం గ్రామ అభివృద్దే నా కర్తవ్యం

## - ధర్మపురి - స్వప్న - జలంధర్

**సూర్య - కథలాపూర్**

మండలంలోని పోతారం గ్రామంలో దర్మపూరి స్వప్న – జలంధర్ గెలుపు దాదాపు ఖాయ మైనట్లు గ్రామస్తులు అంటున్నారని కత్తెర గుర్తు అభ్యర్థి ధర్మపురి స్వప్న – జలంధర్ అన్నారు. ప్రచారంలో ఆయన రాకెట్ లా దూసుకు వెళున్నారు. కత్తెర గుర్తుకు ఓటెయ్యలని, పోయిన ఐదేళ్ల కాలంలో బాధ్యతాయుతమైన పాలన అందించానని గుర్తు చేశారు.గ్రామాన్ని ఆదర్శ వంతంగా చేసిన ధర్మపురి స్వప్న వైపే గ్రామస్తులు మొగ్గ చూపడం విశేషం. ప్రజలంతా కలిసికట్టుగా ఆయన తరుపున ప్రచారం చేయడం మరో విశేషం. స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిచిన తర్వాత గ్రామాన్ని ఆదర్శవంతంగా చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. గ్రామంలో యువత, మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహం కల్పిస్తానని, అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తానని, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ చేసేం దుకు ప్రయత్నం చేస్తానని ఆమే వివరించారు. గ్రామంలో ప్రతి గడప గడపకు ఆమె ప్రచారం చేస్తూ ప్రజలతో మమేకమవుతూ ముందుకు వెళ్తున్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఆమె



హామీ ఇచ్చారు. ఆమె ప్రచారానికి ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారు.

# ఒక విశ్వకర్మ ముద్దుబిడ్డను బలితీసుకున్నారు.

## - కొత్తపల్లి సత్యనారాయణ అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర నాయకులు.

**సూర్య చిగురుమామిడి**



విశ్వకర్మ ముద్దుబిడ్డా సాయి ఈశ్వరా చారి 42 శతం బీసీ రిజర్వేషన్లు అమలు జరగడం లేదని మనస్తాపం చెంది పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్య చేసుకోవడం బాధాకరం. ఈరోజు ఆ కుటుం బాన్ని నీ ఎవరు ఆదుకోవాలి,అసలు అతను ఎవరి ఆలోచనలతో ఇంత ఆగత్యానికి పాలుపడ్డాడు. ఎందోరో బీసీ ఉద్యమాకారులు ఉన్నారు. ఎవరికి రాని ఆలోచన వీరికే ఎందుకు వచ్చింది.? వారిని ఇలా ప్రోత్సహించింది ఎవరూ అనే కోణంలో ఆలోచనలకు తావిస్తోంది. మొత్తానికి ఒక పేద వాన్ని బలి తీసుకున్నారు. ఈ సంఘాలన్ని అతని ప్రాణాన్ని తేగలుగుతారా.మరెందుకు ప్రభుత్వంపై బురద చల్లుదామ నా, లేక వారి మరణంతో లబ్ది పొందుదామనా. ఒకమనిషిని చంపి హక్కులు పొందుతామానుకోవడం పాషవికం తప్పా మరొకటి కాదు.పైన కేంద్ర ప్రభుత్వం, కింద రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రభుత్వాల నిజమైన వైఖరి. ఏంటో తెలుసుకొని నిస్వార్ధ పోరాటం చెయ్యాలి గాని వలుస వాద ఉద్యమాలు చేయడం మధ్య తరగతి ప్రజలను పిచ్చివాల్లను చెయ్యడమే అవుతుంది. హక్కుల కోసం యువత ఆవేశంలో పడి ప్రాణాలు తీసుకోవద్దు అని వారు హితవు పలికూతున్నారు. ఇది కేవలం ఒక బీసీ బిడ్డ మరణానికి కారణమని ప్రతి ఒక్కరూ ఆలోచన విధానాలతో సమఉద్భవాలతో ఆలోచించాలని ప్రతి బీసీ బిడ్డను కోరుతున్న ప్రజానీకానికి ధన్యవాదాలు తెలుపుతూ ఒక బీసీ బిడ్డ కాదు ప్రతి ఒక్కరూ చదువుకున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఆలోచించాల్సిన విషయం అని, ఇలాంటి సాయి ఈశ్వర చారి లాగా ఎవరు కాకూడదని ప్రతి ఒక్కరూ బీసీ రిజర్వేషన్ 42 శాతం కొరకు పోరాడాలని కోరుచూ మీ ప్రజానీకం.

# గుడి చెరువు మట్టి తరలింపు సక్రమమేనా ?

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నించాడు. "అభివృద్ధి పనులు చేస్తే బాగానే ఉంటుంది కానీ మట్టి తరలింపుపై పారదర్శకత ఉండాలని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ సంఘటనపై సంబంధిత శాఖ అధికారులు స్పందించి మట్టి తరలింపు నిజంగా సక్రమమా, లేక అక్రమ డంపింగ్ జరుగుతోందా? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. పాత్రికేయులపై దాడి యత్నం విషయంలో కూడా విచారణ చేసి చర్యలు తీసుకోవాలసిన అవసరం ఎంతైనా ఉంది. మట్టి తరలింపుపై రోడ్లు- భవనాల శాఖ అధికారి కాంతయ్య ను వివరణ కోరగా, ఆలయ అభివృద్ధిలో భాగంగా తీస్తున్న మట్టిని నిలువ చేయడానికి వేములవాడ పట్టణం, పరిసర ప్రాంతాలలో స్థలం లేకపోవడం వల్లనే జయవరం గ్రామ శివారు పంట పొలాల్లో నిలువ చేస్తున్నారని తెలుపడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

# పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వసతుల తీరును అడిగి తెలుసుకున్నారు. వేములవాడ అర్బన్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి ఇంచార్జి కలెక్టర్ తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

**- ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**

వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిలువలు పరిశీలించి, సేకరణ, తరలింపు గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ట్యాబ్ ఎంట్రీ, తదితర అంశాలపై ఆరా తీశారు.

ఈ పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓలు శ్రీనివాస్, కీర్తన, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే.

(మొదటి పేజీ తరువాయి)

నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలిగించాలని కోరారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ఇసుక లారీల దుమ్ముతో ప్రజల హాహాకారాలు...

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డుపై నీరు కొట్టడం లేదని, పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని ప్రజలు వాపోతున్నారు. గతంలో కూడా ఈ సమస్య గురించి సంబంధిత అధికారులకు తెలియ జేసినప్పటికీ, "దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్లు" అన్నట్టుగా సమస్య పరిష్కారం కాలేదని, అధికారులు నిర్లక్ష్యం వహించారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇసుక రవాణా నిత్యకృత్యం కావడంతో రోజుకు వందలాది లారీలు ఈ మార్గంలో తిరుగుతుండటం వల్ల, జమ్మికుంట నుంచి కరీంనగర్ వెళ్లే వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితికి నిరసనగా విధిలేని పరిస్థితుల్లో ప్రజలు ధర్నా, రాస్తారోకో నిర్వహి ంచారు. ఇసుక లారీల వలన ఎదురవుతున్న ఈ దుమ్ము కాలుష్యంపై తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కేవలం ప్రజల ఆరోగ్యమును దృష్టిలో ఉంచుకొని లారీలపై తగిన చర్యలు చేపట్టాలని, అలాగే కాంట్రాక్టర్లపై జరిమానా విధించాలని పోతిరెడ్డిపల్లి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

మంగళవారం 9 డిసెంబర్ 2025




### ప్రజలందరూ నిర్భయంగా

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ - వేములవాడ రూరల్ పీఎస్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్**

**సూర్య, వేములవాడ**

పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారి పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనిట్ హెచ్చ



రించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి విభేదాలు సృష్టించవద్దని, ఎలాంటి ప్రలోభాలకు లొంగవదద్దని ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రతి ఓటరు నియమావళిని తప్పక పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాటించవలసిన నిబంధనలు, ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలను ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల పేరుతో గ్రామాల్లో వర్గాలు లేదా విభేదాలు సృష్టించడం పూర్తిగా చట్ట విరుద్ధం అన్నారు. సామరస్య వాతావరణాన్ని కాపాడాలని, ఓటర్లు మద్యం, నగదు, ఉచితాల పంపిణీ లాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉండాలని కోరారు. ఇలాంటి పంపిణీకి పాల్పడే వారిపై, ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా ఎన్నికల సందర్భంలో విద్వేష పూరిత పోస్టులు లేదా అభ్యంతరకర కంటెంట్‌ను షేర్ చేస్తే, వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిష్పక్షపాతంగా, భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనవసరంగా కేసులు చేసుకొని భవిష్యత్తులో ఇబ్బంది పడకూడదని సూచించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ వెంకట్రాజం, బోయినపల్లి ఎస్ రమాకాంత్, ఆర్ఎస్ఐ శ్రీనివాస్, జిల్లా పోలీస్ సిబ్బంది, హోం గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార వాహనాలను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో ఓ అభ్యర్థి రెండు ప్రచార ఆటోల ద్వారా గ్రామంలో తమను గెలిపించాలని మైకులతో ప్రచారం చేస్తున్నట్లు గుర్తించిన రెవెన్యూ అధికారులు ఎన్నికల నియమావళి ప్రకారం రెండు ఆటోలను సీజ్ చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా ఆటోలు ఇతర వాహనాల ద్వారా ఏ గ్రామంలోనైనా ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.

## కంట్రోల్ రూమ్ తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకులు


**సూర్య, రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్‌ను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్‌లో సంబంధిత రిజిస్టర్లు పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంట్రోల్ రూమ్‌లో ఫిర్యాదుల రిజిస్టర్ పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు.పరిశీలనలో కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**సూర్య, వేములవాడ**



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో రుద్రవరం గ్రామానికి చెందిన ఇద్దరు ఏకగ్రీవంగా గెలిచిన 1వ వార్డు సభ్యులు బేజుగం మహేష్, రుద్రవరం 9వ వార్డు సభ్యులు కట్ట సంపత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు మాజీ వార్డు సభ్యులు బేజుగం దేవరాజ్, బెజుగం అంతయ్య, అంగురు మల్లయ్య, అంగురు లచ్చయ్య, బెజుగం అనిల్-రాజయ్య, బెజుగం అనిల్-దుర్గయ్య, బెజుగం శేఖర్, బేజుగం మధు, పాముల ప్రవీణ్, పాముల వెంకటేష్, అంగురు అజయ్, పశువుల మధు, అంగురి ప్రశాంత్, మాజీ వార్డ్ మెంబర్ భర్త, సీనియర్ నాయకులు అతికం కనకయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికారు.

# అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ప్రభుత్వ పాలన

**- రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే...**

**- సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య, గంభీరావుపేట**

అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ పాలన కొనసాగుతోందని, రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. మాట తప్పకుండా కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. బిఆర్ఎస్ హయాంలో అన్ని పథకాల్లో స్కాం లే చేశారని ఆరోపించారు. అధికారం పోయిన అహంకారం పోలేదని, కాళేశ్వరం 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మండి



పడ్డారు. అవినీతి సొమ్మును మూట కట్టుకొని వస్తున్నారని వాటిని చూసి మనం మురిసిపోవద్దని, కలసికట్టుగా పనిచేసి విజయం సాధిద్దామని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో మనం మనం పోటీ చేసుకుని మూడో వ్యక్తికి లాభం చేకూర్చవద్దని పోటీలో ఒక్కరే ఉండాలని అన్నారు. రెండేళ్ల కాలంలో ఎన్ని ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కొనియాడారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా పాలన సాగిస్తున్నామని, ఓట్ల కోసం నోట్ల కట్టలు తీసుకుని వస్తున్నారని, సంఘాల వారీగా పంచే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ చేపట్టి రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, నాయకులు పరశురాములు రాజు గౌడ్ స్వామి రామచంద్రం రెడ్డి సుప్రత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చందుర్తి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడిని పరామర్శించిన చల్మెడ

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం మేకల ఎల్లయ్య స్వగ్రామమైన జోగాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఎల్లయ్యను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు ప్యాక్స్ చైర్మన్ జలగం కిషన్ రావు, సీనియర్ నాయకులు దప్పుల అశోక్, చిలక పెంటయ్య, నాయకులు పరశురాములు, రమేష్ గౌడ్, రమేష్ రావు, ఇస్మాయిల్, కొనరావుపేట మండల అధ్యక్షుడు దేవయ్య, నాయకులు రామతీర్థపు రాజు, నిమ్మశెట్టివిజయ్, సీనియర్ పాత్రికేయులు హింగే శ్రీనివాస్, అజీమ్, నాయకులు నరేష్, గోపాల్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య, సిరిసిల్ల టౌన్**




తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ సాధనకు ప్రాణం పెట్టిన కేసీఆర్, కేటీఆర్‌పై నోటికి వచ్చినట్లు మాట్లాడటం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ విమర్శించారు. సోమవారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అమర్యాదకరంగా ఉన్నాయని వెంటనే కేసీఆర్, కేటీఆర్‌లకు క్షమాపణలు చెప్పాలి డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాలకు సంబంధించిన సున్నితమైన అంశాలపై బాధ్యత లేకుండా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు.ఇటువంటి ప్రవర్తన పునరావృతమైతే ప్రజలు మౌనంగా ఉండరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ద్యావనపెల్లి సందీప్,సామల ఆదిత్య రామ్,జెశ్వంత్,దేవులపల్లి వరుణ్,బాసాని అనీష్, రాము, భాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీలలో రాణించిన "వాణినికేతన్"విద్యార్థులు

**సూర్య,ఇల్లంతకుంట**




జోనల్ లెవెల్ అబాకస్ పోటీలలో వాణినికేతన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో జరిగిన పోటీలలో మంద మెగాన్ష్, నంది రిశ్విత, తీగల శాన్విక, మామిడి అరవింద్ లు విజేతలుగా నిలిచారు. గాజుల మహేష్ బాబు, దూది అద్విత్ రెడ్డి, లింగంపల్లి దేవాన్ష్, అన రాశి సురేఖ, వజ్జపల్లి యాగ్నిక, గూడెల్లి ఆరుశ్, ఈదుల చిద్విలాసిని, ఎలుక సహస్ర, గడ్డమీది శ్రీ వైష్ణిక, సిరికొండ రిత్విక్, బిల్లవేణి దీక్షిత్, బొమ్మ కంటి రక్షిత్ రెడ్డి, కుక్కల హిమశ్రీలు ప్రతిభ కనబరిచారు. అబాకస్ పోటీలలో రాణించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, అబాకస్ ఉపాధ్యాయులు రాజు, రమేష్, రాజు, సుమంగళిలతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## బాల్య మిత్రుల ఔదార్యం...

**సూర్య, గంభీరావుపేట**



నీకు అండగా మేమున్నామని అంటూ..స్నేహానికి గొప్ప నిర్వచనంల స్నేహితులంతా బాల్యమిత్రునికి అండగా నిలిచారు. గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన కూడెల్లి చెంద్ర నీల-ప్రవీణ్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా నామినేషన్ వేశారు. మిత్రుడు ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో బాల్య మిత్రులు అండగా నిలిచారు. బాల్యమిత్రులు మహమ్మద్ హమీద్ రూ.10 వేలు, అజ్మీర భాస్కర్ రూ.5వేలు మిత్రుడు ప్రవీణ్‌కు చెక్కు సోమవారం మిత్రులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు ముత్యాల దేవా రెడ్డి, ఆశయ్య గారి చంద్రశేఖర్ గౌడ్, నాంపల్లి గౌడ్ తదితరులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం ముందుంటా... ఆపదలో అండగా ఉంటా

**- గంబీర్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి డిష్ నర్సయ్య**




**సూర్య-కథలాపూర్**

గ్రామ ప్రజలకు కష్టమొస్తే ముందుంటా గ్రామాభివృద్ధికి తోడుంటానని డిష్ నర్సయ్య అన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలబడుతున్నానని సోమవారం మండలంలోని గంబీర్ పూర్ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గ్రామంలో గడప గడపకు వెళ్లి కత్తెర గుర్తు కు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశతో ఉన్నవాడిని కాదు ఆశయంతో ఉన్నవాడిని గెలిపించాలని, గ్రామంలో పేద ప్రజలకు కష్టాలలో అండగా నిలబడ్డానని గ్రామస్తుల సమస్య నా సమస్యగా నిలబడి ప్రతి పనిలో తోడుగా ఉండి, గంభీర్ పూర్ గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని, గ్రామస్తులు ఆశీర్వదించి సర్పంచ్‌ఈ ఇన్ గా గెలిపించాలని గ్రామస్తులను కోరారు.

# ఒక్కసారి సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి... సేవకురాలిగా పని చేస్తా

**- తక్కలపల్లి సర్పంచ్ అభ్యర్థి తొట్ల జలజ చంద్రశేఖర్**

**సూర్య మల్యాల**

గ్రామానికి సేవకురాలుగా పనిచేస్తానని కత్తెర గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని తక్కలపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి తొట్ల జలజ చంద్రశేఖర్ అన్నారు సోమవారం గ్రామంలోని ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తొట్ల జలజ చంద్రశేఖర్ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తక్కలపల్లి గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు పింఛన్లు రేషన్ కార్డులు అనేక సంక్షేమం పథకాలు అందేలా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇస్తూ ఎన్నికల




ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు యువకులు వృద్ధులు పెద్దల సహకారంతో సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి మల్యాల మండలంలో ఆదర్శ గ్రామంగాఅభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. కత్తెర గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# ఉంగరం గుర్తుకు ఓటెయ్యండి... ఆదర్శవంతమైన పాలన అందిస్తా

**- ఉంగరం గుర్తు అభ్యర్థి ముదాం రవి**

**సూర్య-కథలాపూర్**



నన్ను సిరికొండ గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ వంతంగా తీర్చి దిద్దుతానని ఉంగరం గుర్తు అభ్యర్థి ముదాం రవి విస్తృతంగా సోమవారం ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌గా గెలిచిన తర్వాత గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయిస్తానని ఉంగరం గుర్తుకు ఓటెయ్యాలని ఓటరులను కోరారు. బాధ్యతాయుతమైన పరిపాలన ప్రజలకు అందజేస్తానని, గ్రామంలో రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీ పునరుద్ధరణ, సంక్షేమ పథకాలు అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటా ప్రజా సేవకు ముందు ఉంటానని ప్రజ లందరికీ అందుబాటులో ఉంటా నని హామీ ఇచ్చారు. పోయిన ఎన్నికల్లో ఓడిపోయాయని ఈ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని, మీకు సేవకు నిగా పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. కష్టపడే వారిని ప్రజలు గుర్తించాలని, ప్రజల కోసం పనిచేసే వారు ఎవరో ప్రజలే తెలుసుకోవానని వివరించారు. ప్రచారంలో ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని, మద్దతుగా ప్రజలే ఇంటింటా ప్రచారాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గడపగడప తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ ఆయన స్థానిక సంస్థల బరిలో నిలిచారు. ఖచ్చితంగా సర్పంచి ఎన్నికల్లో గెలిచిలని అన్నారు. ఎన్నికల్లో ఉంగరం ప్రభంజనం కొన సాగుతుందని ప్రజలే బహిరం గంలో చెప్పడం వినిపిస్తుందని అన్నారు. ఈసారి ఖచ్చితంగా ముదాం రవి గెలవడం ఖాయమని గ్రామస్తులు అంటున్నారని అన్నారు.

# అవకాశం ఇవ్వండి... గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుత...

**- తాటిపల్లి సర్పంచ్ అభ్యర్థి గునుకొండ లావణ్య తిరుపతి**

**సూర్య మల్యాల**

తాటి పెల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తన లేడీ పర్స్ గుర్తుకు ఓటేసి గెలిపించడం ద్వారా గ్రామ అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానాని తాటిపెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గునుకొండ లావణ్య తిరుపతి ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేస్తున్నారు. సోమవారం గ్రామంలో తన లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా తిరుగుతూ గునుకొండ లావణ్య తిరుపతి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తాటిపల్లి గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డులు అందేలాగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామంలోని మహిళలు యువకులు వృద్ధులు పెద్దల సహకారంతో సర్పంచ్‌గా గెలిచి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా గ్రామంగా నిలుపుతానాని ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. లేడీ పర్స్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.



## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -2025లో పాల్గొన్న మంత్రి అడ్లూరి

**సూర్య ధర్మపురి**



తెలంగాణను ఆర్థిక ప్రగతి పథంలో నడిపించడానికి బృహత్తరమైన ప్రణాళికలతో, రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలపాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్న తరుణంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025లో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**- బాధితులకు సత్వర న్యాయం జరగాలి**

**సూర్య జగిత్యాల**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 గురు అర్జీదారులతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వారి సమస్యలను తెలుసుకున్నారు. నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## వాట్స్ ఆప్ గ్రూపులలో రెచ్చగొట్టే మెసేజ్‌లు పెడితే కఠిన చర్యలు

**- ధర్మపురి ఎస్సై మహేష్**

**సూర్య ధర్మపురి**

ఎన్నికల సమయంలో వాట్సఅప్, ఇతర సోషల్ మీడియా గ్రూప్‌లలో ఎవరిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు కానీ రెచ్చగొట్టే మెసేజ్‌లు గాని పంపరాదని ధర్మపురి ఎస్సై మహేష్ ధర్మపురి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అన్ని వాట్సాప్, సోషల్ మీడియా గ్రూప్‌లు పోలీసుల పర్యవేక్షణ ఉంటాయని తెలిపారు. ఓటర్లు అందరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**సూర్య, గొల్లపల్లి**

ఓటర్స్ అందరూ తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలనీ ఎస్సై ఎం.కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వాట్సఅప్‌లో గాని, ఇతర సోషల్ మీడియాలో గాని ఎవరిని ఉద్దేశించి అనుచిత వ్యాక్యాలు చేయరాదన్నారు. రెచ్చగొట్టే మెసేజ్ లు పంపరాదనీ, అన్ని వాట్స అప్ గ్రూప్‌లు మరియు ఇతర సోషల్ మీడియా ఫ్లాట్ ఫాంలు పోలీస్ వారి పర్యవేక్షణలో ఉంటాయనీ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పలు సూచనలు తెలిపారు.

## ఏకగ్రీవ వార్డు సభ్యులను అభిందించిన జీవన్ రెడ్డి

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో నాలుగవ వార్డ్ సభ్యులుగా బేర ఆనంద మహేష్, అరవ వార్డ్ సభ్యులుగా మోత్కురి రమేష్ గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారికి శాలువ కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోత్కురి ప్రసాద్ గౌడ్, పూర్ణచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 9 డిసెంబర్ 2025



## పంచాయతీ ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య ధర్మారం**



పంచాయతీ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెండవ విడత పోలింగ్ జరిగే ధర్మారం, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పంచాయతీ ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 9న పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపిడివో కార్యాలయం వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో తమ వెంట ఫారం 14, ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ ప్రజలు తీసుకుని రావాలని, రెండ విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 9న తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.బ్యాలెట్ పత్రాల ముద్రణ పంపిణీ నిబంధన ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో లు, ఎం.పి. ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-డీసీపీ భూక్య రామ్ రెడ్డి**

**- శాంతియుత గ్రామపంచాయతీ ఎన్నికల కోసం... సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గ్రామాల్లో అవగాహన**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి మండల ప్రజలకు సూచించారు. కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా,న్యాయంగా జరగేందుకు డీసీపీ పెద్దపల్లి రామ్ రెడ్డి, ఏసీపీ పెద్దపల్లి జి.కృష్ణ,సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి లతో కలిసి కాల్వశ్రీరాంపూర్ మండలంలోని 9 సున్నిత పోలింగ్ కేంద్రాలను సోమవారం సందర్శించి ఎన్నికల కోడ్ అమలు,నియమ నిబంధనలు పై,ప్రతి కేంద్రంలో ప్రజలతో డీసీపీ మాట్లాడుతూ,ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛ గా ఓటు హక్కును వినియోగించుకోవాలి అని సూచించారు.ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత పెంపొందించడం,క్రమశిక్షణ పాటించడం, శాంతి భద్రతల నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.స్వేచ్ఛగా ప్రచారం చేయడం మరియు ఓటు వేయడం ప్రజాస్వామ్య హక్కు అని ప్రతి ఓటు విలువైనది.ప్రతి ఒక్కరూ ఏలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు స్వేచ్ఛగా వినయోగించుకోవడం కీలకం అని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి,ఎస్ ఐ వెంకటేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతం చేస్తున్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



క్లిష్టమైన సర్జరీలను పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. క్లిష్టమైన ఆపరేషన్లు సరైన వైద్యంతో సాధ్యమని నిరూపిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన ఓ యువతి తీవ్రమైన కడుపునొప్పి, రక్తస్రావంతో జిల్లా ఆసుపత్రికి రాగా సోమవారం డాక్టర్ స్రవంతి, డాక్టర్ భవాని వైద్య బృందం మహిళ అండాశయం మెలిక పడిందని గుర్తించి వెంటనే శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయస్థితి నుండి కాపాడారు.సరైన సమయంలో సరైన వైద్యం అందితే ఇలాంటివి సాధ్యమవుతాయని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో క్లిష్టమైన సర్జరీలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సర్జరీని విజయవంతం చేసిన వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవరాగాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ప్రెస్ క్లబ్ లో సభ్యులు పూర్తి ఏకాభిప్రాయంతో నూతన కార్యవ ర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు సీనియర్ జర్నలిస్టు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ప్రధాన ఎన్నికల అధికారిగా వ్యవహరించగా ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు చింతకింది చంద్రమొగిలి, ముఖ్య అతిథి వడ్డేపల్లి రవీం దర్ సమక్షంలో క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. సలహాదారులుగా ముస్త్యాల రవి కిషోర్, బుర్ర సంపత్ కుమార్, చింతకింది చంద్రమొగిలి, వడ్డేపల్లి రవీందర్, అధ్యక్షులుగా నారయణదాస్ అశోక్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్, కోశాధికారి వీరమల్ల విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులుగా ఆకుల రమేష్, కొండ లింగమూర్తి యాదవ్, ఈదునూరి జయపాల్, సహాయ కార్యదర్శు లుగా నాగులమల్యాల శివ కోటయ్య చారి, కొమిరిశెట్టి శ్రీనివాస్, మోదుంపల్లి సాగర్, కార్యవర్గ సభ్యులుగా అడిచెర్ల రమేష్, ముత్యాల కృష్ణమూర్తి, కొలిపాక కృష్ణ, తిరు మల సురేష్, సయ్యద్ నసీర్, సుంక మహేష్ ఏకగ్రవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ఈ సంద ర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు నారాయణదాసు అశోక్, పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ క్లబ్‌లోని సభ్యులందరి సహాయ సహకారా లతో కార్యకలాపాలను నిర్వహిస్తూ, క్లబ్‌ను బలోపేతం చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఆరోగ్య బీమా వంటి హక్కుల సాధన కోసం క్లబ్ తరపున పోరాటంలో ముందుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై రెండు మూడు రోజుల్లోనే కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్ క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉద్యోగి ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ అభివృద్ధి చెందుతుంది

**సూర్య, సెంటినరీకాలనీ**




ఉద్యోగి ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ అభివృద్ధి చెందుతుందని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, ఏపిఎ జిఎం కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం సెంటినరీ కాలనీ డిస్పెన్సరిని తనిఖీ బృందం కన్వీనర్ డాక్టర్ పి.రమేష్ బాబు, ఇతర సభ్యులు సందర్శించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉద్యోగి ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ అభివృద్ధి చెందుతుందని, అందుకే వైద్య బృందం చేస్తున్న సేవలు ఎంతో బాగున్నాయని అన్నారు. తదుపరి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం డిస్పెన్సరీ నందు గల రికార్డులను తనిఖీ బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కార్పొరేట్ ఐటీ విభాగం డీజీఎం పి.హరిశంకర్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శేషగిరిరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరగాలి

**- డీసీపీ రామ్ రెడ్డి**

**సూర్య - పెద్దపల్లి రూరల్**




పెద్దపల్లి జిల్లాలో మూడు విడతల్లో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరగాలని పెద్దపల్లి. డీసీపీ భూక్యా రామ్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ను ఎసిపి గజ్జి కృష్ణ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్ ల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎన్నికల వేళ ప్రత్యేక నిఘా ఉండాలని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీస్ వ్యవస్థ అలెర్ట్ గా ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వద్దన్నారు. రాత్రి వేళల్లో కచ్చితంగా పెట్రోలింగ్ చేయాలని, డబ్బు, మద్యం పంపిణీ జరుగకుండా పోలీసులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో నిఘా ఉంచాలన్నారు.పోలింగ్ స్టేషన్ ల పరిధిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వారి వెంట పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ, సి ఐ ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ మల్లేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సేవ చేసేవారికే ఓటు వేయండి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




తెలంగాణాలో జరుగుతున్న స్థానిక ఎన్నికల్లో సేవాగుణం గల నిజాయతిపరులనే ప్రజలు ఎన్నుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎజ్జ రాజయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 11,14,17 తేదీలలో జరగబోయే పంచాయతి ఎన్నికల్లో మద్యం, మాంసం, డబ్బులు ఆశజూపి, మాట వినని ఓటర్లను బెదిరింపులకు గురిచేసే వారికి తగిన గుణపాటం చెప్పాలని కోరారు. గ్రామ అభివృద్దే లక్ష్యంగా ఆలోచన విధానం గలవారికి ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇవ్వాలని సూచించారు. ఎలక్షన్ల విధానాన్ని నాశనం చేసిన రాజకీయ పార్టీల ధిమ్మతిరిగే ఫలితాలను ఇచ్చేలా ప్రజలు చైతన్యవంతులు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సేవాతత్పరత గల వారికి ఎన్హెచ్ఆర్సీ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి అడప బాపురెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇంజం సాంబశివరావు, జిల్లా సలహాదారు రాజేషం, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శీ శ్రీదేవి, రామగుండం పట్టణ అధ్యక్షులు నూనేటి రామక్రిష్ణ, జూలపల్లి మండల అధ్యహ్ములు చిలుక రాజేషం, జిల్లా ఉపాధ్యక్షులు గొడిశేల నంబయ్య, సోషల్ మీడియా ఇంచార్జి అరుకాల లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేడి సాంబార్ లో పడి బాలుడి మృతి

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలం మల్లపూర్ సాంఘిక సంక్షేమ హాస్టల్ లో ఆదివారం సాయంత్రం వేడి సాంబారు గిన్నెలో బాలుడు పడి చర్మం కాలి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హాస్టల్ లో కోటపెల్లి గ్రామానికి చెందిన మొగిలి మధుకర్ వంట మనిషిగా పనిచేస్తున్నాడు.అతని కొడుకు మోక్షిత్ (4) ఆదివారం సాయంత్రం ఆడుకుంటూ వెళ్లి అప్పుడే వండిన సాంబారు గంజులో ప్రమాద వశత్తు పడ్డాడు. అతని శేరిరం కాలి గాయా లు కాగా తండ్రి మధుకర్ కొడుకుని వెంటనే కరీంనగర్ లోని ఆసుపత్రికి తరలిం చగా పరిస్థితి విషయమించాగ వరంగల్ లోని ఎం జి ఎం ఆసు పత్రికి తరలించి అక్కడ చికిత్స పొందుతూ సోమవారం నాడు మృతి చెందాడు. అతని తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో
# "చార్వి" పేరిట ఘనంగా వార్షికోత్సవ వేడుక

**సూర్య, కరీంనగర్**

స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో " చార్వి" అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చార్వి అనే అంశం ఆధారంగా జరిగిన ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే నృత్యాలు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు



ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతిమాత గొప్పతనాన్ని గురించి ప్రదర్శింపబడిన నృత్యం, రైతుల యొక్క కృషి, మానవ జీవితంలో ప్రకృతి, భూమాత యొక్క గొప్పతనం, మానవులు ప్రకృతి, ప్రకృతిలోని జీవులతో మమేకమై, ప్రకృతిని మిగతా జీవించడమే గురించి ప్రదర్శింప బడిన నృత్యాలు నిసర్గ అనుభవాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఈ.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థుల కృషిని అభినందించి, వారు సర్వతో ముఖ వికాసానికి కృషి చేయాలని పిలుపుని చ్చారు. అదేవిధంగా మన జీవితంలో ఆనందాన్ని నింపుకుంటూ మన జీవన ప్రయాణాన్ని అందం గా, సుందరంగా మలచుకోవాలని తెలియజే శారు. ఈ వార్షికోత్సవ వేడుక విద్యార్థులకు ఒక



అద్భుతమైన అనుభవం మాత్రమే కాదు, వారి లోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొం దించేలా చేసింది.ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంత రావు, ప్రధానో పాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, ఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు,వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రముఖ విద్యా వేత్తలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అబాకస్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విన్నర్స్ విద్యార్థిని

**సూర్య, రామడుగు**



జిల్లా స్థాయిలో జరిగిన విశ్వం ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన అబాకస్ పోటీల్లో రామడుగు మండల కేంద్రానికి చెందిన విన్నర్స్ పాఠశాల విద్యా ర్థిని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగాపాఠశాల కరస్పాండెంట్ పంజాల జగన్మోహన్ గౌడ్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కరీం నగర్ జిల్లా కేంద్రంలోని కళ్యాణిగార్డెన్స్‌లో జరిగిన జిల్లాస్థాయి అబాకస్ కాంపిటీషన్ లో 50 పాఠశాలలు పాల్గొన్నారు.రామడుగు మండల కేంద్రా నికి చెందిన విన్నర్స్ స్కూల్ విద్యార్థిని మినుకుల.రిషిత(జూనియర్ లెవెల్-3) స్టేట్ లెవెల్ కి సెలెక్ట్ అయినట్లుకరస్పాండెంట్ జగన్మోహన్ గౌడ్ తెలి పారు.ఈ కాంపిటీషన్ లో మూడు కన్సోలేషన్ ప్రైజెస్ సర్టిఫికెట్స్ అందు కున్న విద్యార్థులను అభినందించారు.. 2024-2025 అకడమిక్ కప్పు రిషిత్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు..

## శ్రీనివాస్ రెడ్డికి ప్రణవ్ బాబు పరామర్శ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి తల్లి సమ్మక్క అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం హుజురా బాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు వారి కుటుంబాన్ని పరామర్శించారు. సమ్మక్క భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నుండి భారీగా కాంగ్రెస్‌లో చేరికలు

**సూర్య, వీణవంక**



సర్పంచ్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికలు పార్టీకి మరింత ఉత్సా హాన్ని కలిగిస్తున్నాయి. సోమవారం వీణవంక మండలం వల్బాపూర్ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపిపి పల్లె రాజమల్లు, మాజీ ఉప సర్పంచ్ మారముళ్ల రాజేందర్, నాయకులు మారముళ్ల సదయ్య, మోట పోతుల చంద్రమౌళి, జీడీ సమ్మయ్య, మారముళ్ల కుమార్‌తో పాటు 40 మంది బిఆర్ఎస్ నాయకులు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రణవ్ బిఆర్ఎస్ పార్టీ పదేళ్ళ అధికా రంలో ఉండి చేయలేని పనులు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజల ఆదరణ పొందుతుం దని, స్థానికంగా ఉన్న పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అభివృద్ధే ప్రధాన ఎజెండాగా పని చేయడం చూసి ఆకర్షితులయ్యామని పార్టీలో చేరామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్, నాయ కులు కొలను విజయపాల్ రెడ్డి, కల్వల సదాశివ రెడ్డి, చాడ రాజేందర్ రెడ్డి, ఎల్లు దేవల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కామిడి శ్రీపతి రెడ్డి, పల్లవేనా గట్టయ్య, బావు ఐలయ్య, పొరెడ్డి తిరుపతి రెడ్డి, ఒడ్డపల్లి రాజగోపాల్, అందె కుమార్, బావు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు

**- కరీంనగర్ గ్రామీణ ఏసీపీ విజయ్ కుమార్**

**సూర్య, గంగాధర**




గ్రామపంచాయతీ ఎన్ని కల్లో ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ తెలి పారు. గంగాధర మండల బూరుగుపల్లి.మధురానగర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, స్థానిక గంగాధర SI వంశీకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగ ప్రజలకు ఎన్నికల అవగా హన కార్యక్రమం నిర్వహించారు.ఓటర్లకు ఎన్నికల నియమాలు పాటించా లని, ఎవరైనా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకో వడం జరుగుతుంది అని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే ఓటర్లు నియమాలు పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య, జూలపల్లి**



పంచాయతీ ఎన్నికల విధులు పక డ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం ఆకస్మికంగా ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి పంచాయ తీ ఎన్నికల సంబంధించి మంగళవారం (డిసెంబర్ 9న) జరిగే పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపిడివో కార్యాలయం వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజా వుగా జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో తమ వెంట ఫారం 14, ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ ప్రతులు తీసుకుని రావాలని, పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట ఇంచార్జ్ తహసిల్దార్, ఎంపీడీవో పద్మజ,ఎంపిఓ శేషయ్య సూరి, ఆర్ఐ భవాని ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## పెద్ద కుర్మపల్లె సర్పంచ్‌కు ఎమ్మెల్యే సన్మానం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం పెద్ద కుర్మపల్లె గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్ని కైన మావురం సుగుణ దామోదర్ రెడ్డి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంను సోమవారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. వారిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోవు రోజుల్లో గ్రామా భివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచిం చారు. ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ ప్రజల ఋణం తీర్చుకునేలా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండ ల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమ టిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, గొల్లె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

**- ఎస్సై జి నరేందర్ రెడ్డి**

**సూర్య, గన్నేరువరం**



గ్రామపంచాయితీ ఎన్నికల నిర్వహణ జరుగు తున్న తరుణంలో గ్రామాలలో శాంతి భద్రత ల పరిరక్షణకై ఎస్సై జి నరేందర్ రెడ్డి ఆధ్వ ర్యంలో మండలంలోని గునుకుల కొండాపు ర్, గుండ్లపల్లి గ్రామాలలో ప్రత్యేక బలగాలతో పోలీసులు కబాతు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్సై జి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు శాంతి భద్రతల కు విఘాతం కలగకుండా ప్రచారం నిర్వహించుకోవాలని, ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించాలని సూచిం చారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు ఉంటా యని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ సాగర్ పోలీస్ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అబాకస్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన సరస్వతి విద్యార్థులు

**సూర్య, రామడుగు**



కరీంనగర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఆది వారం నిర్వ హించిన అబాకస్ జిల్లాస్థాయి పోటీల్లో రామడుగు మండలం సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. స్టార్ జూనియర్ లెవల్-1లో చిమ్మళ్ల మన స్విని ఫస్ట్ ప్రైజ్, స్టార్ జూనియర్ లెవల్-3లో దైవాల విశ్వజిత్ ఫస్ట్ ప్రైజ్, జూనియర్ లెవల్-3, విజ్వలైజేషన్లో మేకల భవిష్య ఫస్ట్ప్రైజ్, ఈగ కృత్విక, వేముల మనస్విని కన్సోలేషన్ బహుమతులు సాధించినట్లు ఆయన పేర్కొ న్నారు. అబాకస్ పోటీల్లో తమ స్కూల్ విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అబాకస్ టీచర్స్ సునంద, శిరీష, గీతలను అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, ప్రైమరీ ఇంచార్జి కంకణాల భూమయ్య పాల్గొన్నారు.

## బిసి జేఏసి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు సన్మానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ తహశీల్దార్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన జక్కని నరేందర్ కు హుజురాబాద్ బిసి జేఏసి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించడం ద్వారా అందరి ఆదరాభిమానాలు పొందాలన్నారు. ఈ



కార్యక్రమంలో బిసి జేఏసి గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న, చిలుక మారి శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఉప్పు శ్రీనివాస్, ఎ. సదానందం, బండారి సదానందం, సమ్మయ్య, రామ్ సారయ్య, మాడుగుల ఓదెలు, పరాంకుశం సనత్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచి పదవికి అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేస్తా...

**- రామడుగు సర్పంచ్ అభ్యర్థి బొమ్మరవేణి తిరుపతి**



**సూర్య రామడుగు**

ఒక్కసారి సర్పంచ్‌గా గెలిపించి అవకాశం ఇవ్వండి. రామడుగు మండల కేంద్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని రామడుగు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బొమ్మరవేణి తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం సూర్య ప్రతినిధితో రామడుగు సర్పం చ్ అభ్యర్థి బొమ్మరవేణి తిరుపతి మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు మురికి నీటి కాలువలు వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. వృద్ధులకు పించన్లు ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు అందిస్తానని హామీ ఇచ్చారు. సోమవారం గ్రామంలోఓటర్లను కలిసి ఇంటింటికి కలిసి ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థించారు. గ్రామంలోని మహిళలు యువకులు వృద్ధులు పెద్దల సహకారంతో సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి రామడుగు మండలంలో ఆదర్శ గ్రామంగాఅభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ నెల 11న జరగనున్న సర్పంచ్ స్థానాల ఎన్నికల గుర్తు లేడిపర్స్‌పై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


**NOTICE**

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 Shri. **A.R.RATHI.**

Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded
M.S.C.S/C.R/818/2013

**VERSUS**

**Opponents: Sirisilla Prabhakar and Others**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been served | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/PDP298/2024 | **1.Sirisilla Prabhakar** Rio Hno: 2-8-46, Bandari Kunta Tq, Dist: Peddapalli | **1. Sirisilla Ramaswamy s/o:Laxmaiah** R/o Hao: 2-8-46, Bandari Kunta, Tq. Dist: Peddapalli **2. Rapelli Rajkumar s/o:Narsalah** R/o Hno: 1-64, Jafarkhan pet Kalavasrirampur mandal, Tq, Dist: Peddapalli | **13/12/2025** | **Rs.6,01,961/-** |

It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd., Nanded State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 13/12/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, 'Sahakarsurya', 2nd Floor, Opp. MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

Seal of Arbitral Tribunal

**A.R.RATHI.**
**ARBITRATOR**


## పంచాయతీ ఎన్నికల్లో అభివృద్ధికే పట్టం కట్టాలి

**- నియోజవర్గ ప్రజలకు ఎమ్మెల్య డాక్టర్ కవ్వంపల్లి పిలుపు**

**సూర్య తిమ్మాపూర్**




రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న సర్పంచులు, వార్డు సభ్యులను గెలిపించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ పిలుపునిచ్చారు. ఇల్లంతకుంట మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు సభ్యులు సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 8మంది సర్పంచులు ఏకగ్రీవం కావడం సంతోషకరమని, విజేతలతో పాటు ఏకగ్రీవ ఎన్నికకు సహరించిన వారిని, ప్రజలను అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్ధే సర్పంచుల ఏకగ్రీవానికి కారణమని ఆయన పేర్కొన్నారు. ఏకగ్రీవ పంచాయతీల అభివృద్ధికి అదనపు నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈనెల 14న జరిగే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న వారిని గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఏకగ్రీవ సర్పంచుల్లో కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(ముస్కానీపేట), బొల్లం మంజుల-రమేశ్ (తిప్పాపూర్), బద్దం శేఖర్ రెడ్డి (గాలిపెల్లి), పందుగ అనిత-తిరుపతి (జంగంరెడ్డిపల్లి), జక్కుల మల్లవ్వ(కిష్టారావుపల్లి), జుట్టు శేఖర్ (పత్తికుంటపల్లి), పోతరాజు చంటి (కేశన్నపల్లి)తో పాటు పలువురు ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు గుడిసె అయిలయ్య యాదవ్, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లందుల ప్రసాద్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి “సర్పంచ్”గా అవకాశం ఇవ్వండి...

**- “సేవకురాలి”గా పని చేస్తా**

**- గోపాల్ రావు పేటను “ప్రత్యేక మండలం”గా ఏర్పాటు చేసేందుకు కృషి**

**- గోపాల్ రావు పేట సర్పంచ్ అభ్యర్థి ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి**


**సూర్య రామడుగు**




ఒక్క సారి సర్పంచ్‌గా గెలిపించి అవకాశం ఇవ్వండి. సేవకురాలుగా పని చేస్తానని రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ గోపాలరావుపేట సర్పంచ్ అభ్యర్థి ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు మురికి నీటి కలలు వీధి లైట్లు వృద్ధులకు పింఛన్లు ప్రభుత్వ నుండి అందే సంక్షేమ పథకాలు అన్ని గ్రామ ప్రజలకు అందిస్తానని అన్నారు. సోమవారం గ్రామంలోఓటర్లను కలిసి ఇంటింటికి కలిసి ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థించారు. గ్రామంలోని మహిళలు యువకులు వృద్ధులు పెద్దల సహకారంతో సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి రామడుగు మండలంలో ఆదర్శ గ్రామంగాఅభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమను గెలిపిస్తే గోపాల్రావుపేట గ్రామాన్ని ప్రత్యేక మండలంగా ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## స్విమ్మింగ్ పోటీలో బ్రాంజ్ మెడల్ సాధించిన స్వరణ్

**సూర్య కరీంనగర్**



ఆదిలాబాద్‌లో జరుగుతున్న, సౌజోన్ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి గ్రూప్ వన్‌లో పాల్గొన్న కంకణాల స్వరణ్, 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ విభాగంలో బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. కరీంనగర్ యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ ట్రెజరర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రెటరీ కృష్ణమూర్తి, కోచ్‌లు సంపత్ శ్రీకాంత్ స్వరణ్‌ను అభినందించారు.

## ఎన్నికలు శాంతియుతంగా జరగాలంటే ప్రజల సహకారం అత్యవసరం

**- కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్**

**సూర్య తిమ్మాపూర్**




స్థానిక ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎల్ఎండి కాలనీ పోలీసుల ఆధ్వర్యంలో తిమ్మాపూర్, నుస్తులాపూర్, మొగిలిపాలెం గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్, తిమ్మాపూర్ సీఐ సదన్‌కుమార్, ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా అధికారులు ప్రజలకు ఎన్నికల నియమావళి అమలు గురించి అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని, రెచ్చగొట్టే మాటలు లేదా చర్యలు చేయరాదని ప్రజలను కోరారు. ఎన్నికలు ఎలాంటి ఉద్రిక్తతలు లేకుండా శాంతియుతంగా జరిగేందుకు సహకరించాలని సూచించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నేటితో ముగియనున్న గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం

**సూర్య గంగాధర**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో మొదటి విడితగా నిర్వహించబోయే స్థానిక ఎన్నికల ప్రచారం మంగళవారం తో ముగుస్తుందని ఎన్నికల ప్రవర్తన నియమావాళి అధికారి, మండల తహసీల్దార్ అంబటి రజిత తెలిపారు.పంచాయతీ రాజ్ చట్టం, 2018ను అనుసరించి పోలింగ్ గడువుకు 44 గంటల ముందు ప్రచారం ముగించవలసి ఉన్నందున నేటి సాయంత్రం 5 గంటల్లోపు మాత్రమే ప్రచార కార్యక్రమం ముగించవలసినదిగా, అభ్యర్థులకు సూచించారు.ఎవరైనా అభ్యర్థి ఇట్టి గడువు ముగిసినా కూడా ప్రచారం నిర్వహించినట్లయితే, అట్టి వారలపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు పోటీ చేయుచున్న అభ్యర్థులకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈనెల 11న ఉదయం.7 నుండి మధ్యాహన్నం 1 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

## మేనిఫెస్టోతో అభ్యర్థి ప్రచారం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పల్లె సతీష్ గౌడ్ మేనిఫెస్టోతో ప్రచారం నిర్వహిస్తున్నాడు. సతీష్ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ తనను గెలిపిస్తే ఆడపిల్ల పుడితే 5000 రూపాయలు, ఆడపిల్లల పెళ్ళికి వెండి మట్టెలు, గ్రామానికి అంబులెన్స్, కోతుల బెడద, కుక్కల సమస్యలను తీరుస్తానని, ఆలయాల అభివృద్ధి చేస్తానని, యువకుల కోసం క్రీడా మైదానం, దహన సంస్కారాల కోసం 3000 రూపాయలు ఇస్తామని అంటున్నారు.

# పడకల్ పంచాయతీ ఎన్నికపై ఉత్కంఠ?

## - ఓటర్ లిస్టులో పేరు లేదనే కారణంతో నామినేషన్ తిరస్కరించిన అధికారులు,

## - ఆన్లైన్లో పేరు ఉందని ఆవేదన వ్యక్తం చేసిన అభ్యర్థి

**ఎండపల్లి సూర్య**

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి నామినేషన్ ల పర్వం కూడా పూర్తి కావడం తో అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనగా ఎండపల్లి మండలం పడకల్ గ్రామంలో మాత్రం అసలు ఎన్నికలు జరుగుతాయా లేవా అనేది ప్రశ్నార్థకంగా మారింది. వివరాల్లోకి వెళితే ఎండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన నిమ్మ దేవేందర్ సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేయడం తో దేవేందర్ తో కలిపి 7 నామినేషన్ లు దాఖలు అయ్యాయి. ఆదివారం నామినేషన్ ల పరిశీలనలో భాగంగా రిటర్నింగ్ అధికారులు ఆన్లైన్ లో పేరు ఉండి నూతన ఓటర్ లిస్టులో పేరు లేదనే కారణం తో నామినేషన్ ను తిరస్కరించారు. దీనిపై



సర్పంచ్ అభ్యర్థి దేవేందర్ సోమవారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో అప్పీల్ చేయగా తిరస్కరణ వివరణ ఉత్తర్వు అభ్యర్థికి అందజేస్తామని ఎండపల్లి ఎంపీడీవో కార్యాలయం లో తీసుకోవచ్చని తెలుపగా సోమవారం సాయంత్రం 6 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయం వేచి చూసినా అధికారులు ఉత్తర్వులు అందకపోవడం నామినేషన్ లకు చివరి రోజు కావడం తో అభ్యర్థి ఆవేదన వ్యక్తం చేశారు. తన నామినేషన్ రాజకీయ కక్ష్యతోనే తిరస్కరణకు గురైందని హై కోర్టు ఉత్తర్వు కాపీ నామినేషన్ తో పాటు అందజేసినా ఇప్పటి వరకు ఆర్డీవో వివరణ దరఖాస్తు ఇవ్వడం లేదని ఉద్దేశ్య పూర్వకంగానే దరఖాస్తు తిరస్కరించారని హై కోర్టు లోనే విషయాన్ని పరిష్కరించుకుంటానని అన్నారు. చివరికి సాయంత్రం 6.25 కి ఓటర్ లిస్టులో పేరు లేదనే కారణంతోనే తిరస్కరించడం జరిగిందని తిరస్కరణ కాపీని ఎండపల్లి మండల అభివృద్ధి అధికారి అభ్యర్థికి అందజేశారు, కాగా తిరస్కరణ ఉత్తర్వులపై న్యాయస్థానాన్ని సంప్రదిస్తానని అభ్యర్థి తెలిపారు.

# సింగరేణి బొగ్గు గనుల్లో 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

**సూర్య-గోదావరిఖని:**

ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన జిడికె-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్, జిడికె-1అండ్3 బొగ్గు గనుల్లో సోమవారం కంపెనీ స్థాయి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు. ఈ రక్షణ పక్షోత్సవాలకు ముఖ్య అతిథులుగా తనిఖీ కన్వీనర్ ఎస్టేట్ కార్పొరేట్ జనరల్ మేనేజర్ లక్ష్మీపతి గౌడ్, ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, రామగుండం రిజియన్ సేఫ్టీ జిఎం మధుసూదన్ హాజరై రక్షణ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించి రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవాలు ప్రతి సంవత్సరం మరచిపోకుండా గుర్తు చేసేందుకు



ఒక సమీక్షా లాంటిదని ప్రతి ఒక్కరు రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణ తన బాధ్యతగా భావించాలి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్, ఫిట్ సేఫ్టీ కమిటీలు సమర్థవంతంగా పనిచేస్తు రక్షణ పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. రక్తం తో కూడిన బొగ్గు మనకు వద్దు రక్షణ తో కూడిన బొగ్గు మనకు ముఖ్యము, ప్రతి ఒక్క ఉద్యోగి జీరో ఆక్సిడెంట్ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ముఖ్య అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి రక్షణ మెరుగు పరుచుటకు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, గనిలో రక్షణ మెరుగుపరచుటకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి చర్చించారు. జిడికె-1,3 ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ డిస్ట్రిక్ట్ కు వెళ్ళి పనితీరు, రక్షణకు సంబంధించి ఏ విధమైన జాగ్రత్త చర్యలను చేపట్టరో పరిశీలించారు. రక్షణపై ఎంత అవగాహన ఉందో కార్మికులను అడిగి తెలుసుకున్నారు.

## ఎన్నికల్లో విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

### - అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

**సూర్య సారంగాపూర్**



పోలింగ్ ప్రక్రియలో పీవోలు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుం దని,ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అధికారులకు సూచించారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రిసై డింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజగౌడ్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు అధికారులు చేరుకోవాలని సూచించారు. చెక్ లిస్టు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. సీటింగ్ అరెంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవా లన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క బ్యాలెట్ పత్రం కూడా బయటకు వెళ్లకూడదన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సామాగ్రిని పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి తిరిగి వాటిని స్ట్రాంగ్ రూమ్ కు చేర్చడం వరకు ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని, వీరికి సహాయ ప్రిసైడింగ్ అధికారులు అవసరమైన చోట సహాయం అందిస్తారని, పోలింగ్ స్టేషన్లో జరిగే అన్ని కార్యక్రమాలు వీరి పర్యవేక్షణలోనే జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి రవి కుమార్, ఎంపీడీఓ సలీం ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ.

### - అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలి.

### - జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్.

**సూర్య జగిత్యాల**

సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాబితా పూర్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ సుధాకర్ మాట్లాడుతూ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించి ప్రశాంత వాతావరణాన్ని నిర్మించేందుకు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుత గా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఎస్.ఐ లు ఉమా సాగర్ ,గీత ,సుధీర్ రావు , రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య-గోదావరిఖని:**



నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించే విధంగా అధికారులు సన్నద్ధం కావాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ఈ మేరకు సోమవారం గ్రామపంచాయతీలకు రెండవ విడత పోలింగ్ జరిగే జూలపల్లి, ధర్మారం, అంతర్గాం, పాలకుర్తి మండలాలలోని ఎంపీడీవో కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పాలకుర్తి మండలంలో ఏర్పాటుచేసిన రిక్రియేషన్ క్లబ్ సందర్శించారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 9న పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపిడివో కార్యాలయం వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో తమ వెంట ఫారం 14, ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ ప్రజలు తీసుకుని రావాలని, రెండ విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 9న తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పంపిణీ నిబంధన ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, ఇతర అధికారులు ఉన్నారు.

## నిర్లక్ష్యం వద్దు.. ప్రాణాలు ముఖ్యం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వేలాది మంది ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగా తమ ప్రాణాలను కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలన్నింటికీ ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, కనీస అవగాహన లేకపోవడమే అని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించినప్పుడే ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. నిర్ణిత వేగ పరిమితిని మించి వాహనాలు నడపడం, డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగానే ఎక్కువ ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. నిర్లక్ష్యాన్ని వీడి, నియమాలను పాటిస్తేనే సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుందనీ సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులతో పాటు వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్, స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం స్పెషల్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారికి కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానాలు విధించారు. ఈ డ్రైవ్ లో రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు, మంచిర్యాల ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ తో పాటు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం

**సూర్య కరీంనగర్**





కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నఎర్రోజు దేవేందర్ (53) గుండెపోటు కారణంగా సోమవారం మృతి చెందారు. హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ ఈరోజు ఉదయం కరీంనగర్లోని గాంధీ చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ డ్యూటీలో పాల్గొన్నారు.డ్యూటీ ముగించుకుని ఇంటికి చేరుకున్న వెంటనే ఆయన ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. 1992లో ఏఆర్ కానిస్టేబుల్గా పోలీసు శాఖలో చేరిన దేవేందర్, ఆ తర్వాత సివిల్ పోలీసు కానిస్టేబుల్గా కన్వర్షన్ పొంది, ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్గా తన సేవలు అందిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.?ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్ ఏసీపీ, సీఐలు, ఎస్ఐలు తదితర పోలీసు ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# తుంగూరులో పరిపాలన అనుభవం ఉన్న నాయకుని వైపే మొగ్గు చూపుతున్న ఓటర్లు

## - సర్పంచ్ అభ్యర్థి అర్షకోట రాజ గోపాల్ రావుకు జన నీరాజనం

## - గ్రామంలో ఉంగరం గుర్తుకు పెరుగుతున్న ఆదరణ

**సూర్య, బీర్పూర్**



బీర్పూర్ మండలంలోని మేజర్ గ్రామమైన తుంగూరులో పరిపాలన అనుభవం ఉన్న నాయకుని వైపే ఓటర్లు మొగ్గు చూపుతున్నారని ప్రచారం జరుగుతుంది. సర్పంచ్ అభ్యర్థి గతంలో పలు సార్లు ప్రజాప్రతినిధిగా పని చేసిన అనుభవం ఉన్న అర్షకోట రాజ గోపాల్ రావుకు వాడ వాడలా జనం నీరాజనం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఆదరణ రోజురోజుకు పెరిగిపోతుంది. తుంగూరు గ్రామ సర్పంచ్ స్థానం జనరల్ కు కేటాయించగా అర్షకోట రాజ గోపాల్ రావు సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. గతంలో పని చేసిన అనుభవంతో తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతు ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ల పరుగెత్తిస్తున్నారు. అర్షకోట రాజ గోపాల్ రావు గతంలో ఒకసారి సర్పంచ్ గా మరోసారి ఎంపిటీసీగా పని చేసి తన హయాంలో గ్రామాన్ని ఊహించని రీతిలో అభివృద్ధి చేసి అప్పట్లో గ్రామస్థుల మన్ననలు అందుకున్నారు. గ్రామంలో బతుకమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణం, మాల గూడెంలో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటు, గొల్ల గూడెంలో మురికి కాలువల నిర్మాణం, హరిజనవాడకు ఇంటి స్థలం, ఇంటింటికి కుటీర జ్యోతి పథకంలో 40 ఇండ్లకు విద్యుత్ కనెక్షన్లు, బీడీ కార్మికులకు 20 ఇండ్ల నిర్మాణం, అన్ని వాడలకు సైడ్ డ్రెయిన్ల నిర్మాణం, పశువుల దవాఖాన మంజూరు, ప్రభుత్వ పాఠశాల ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు అప్ గ్రేడ్, కందెనకుంట నాయకపు గూడెంలో ఇండ్లు, గొల్లవాడలో పోచమ్మ గుడి నిర్మాణం వంటి అభివృద్ధి అప్పట్లోనే చేసి చూపారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ పంచాయతీ భవనం, పల్లె దవాఖాన, యువతీ యువకులకు గ్రంథాలయం, జిమ్ ఏర్పాటు చేస్తానని ఓటర్లకు వివరిస్తూ ప్రచారం చేస్తూ అందరిని ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామంలో దోభీ ఘాట్, సిసి రోడ్ల నిర్మాణం, కుల సంఘ భవనాల నిర్మాణం కోసం కృషి చేస్తా అని హామీ ఇస్తున్నారు. గ్రామాన్ని మోడల్ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రచారం చేస్తున్న అర్షకోట రాజ గోపాల్ రావుకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో తుంగూరు గ్రామ సర్పంచ్ గా గెలిపించుకోవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నర్సింహుల పల్లిలో సర్పంచ్ అభ్యర్థిగా తాజా మాజీ ఎంపిటీసీ

- బరిలో నిలిచిన విద్యావంతురాలైన ఎడ్ల సృజన సుశీన్ - ఎంపిటీసీగా గ్రామంలో విశేష అభివృద్ధి చేసి చూపిన సర్పంచ్ అభ్యర్థి

- తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటర్ల నీరాజనం - సర్పంచ్‌గా గెలవడం ఖాయం అంటున్న విశ్లేషకులు

**సూర్య, బీర్పూర్**



బీర్పూర్ మండలం నర్సింహుల పల్లిలో సర్పంచ్ అభ్యర్థిగా తాజా మాజీ ఎంపిటీసీ, విద్యావంతురాలైన ఎడ్ల సృజన సుశీన్ బరిలో నిలిచారు. సృజన డిగ్రీ చదవగా భర్త సుశీన్ బి టెక్ ఉత్తీర్ణులయ్యారు. ఇద్దరు విద్యావంతులే కాగా కార్పొరేట్ కంపెనీల్లో లక్షల జీతం, ఖరీదైన జీవితం అనుభవించే అవకాశాలు ఉన్నప్పటికీ గ్రామం పై ఉన్న అభిమానం, గ్రామ అభివృద్ధి చెందాలనే తపన, ప్రజా సేవలో ఉన్న తృప్తి మరే వృత్తిలోనూ దొరకదనే అభిప్రాయంతో సుమారు 7 సంవత్సరాల క్రితం రాజకీయ రంగ ప్రవేశం చేశారు. అప్పటి నుండి గ్రామాన్ని అంటిపెట్టుకుని ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం ఆసక్తితో పని చేసి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అభిమానాన్ని చురగొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో తాజా మాజీ ఎంపిటీసిగా రూ 25 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం, రూ. 3 లక్షలతో బోర్ల ఏర్పాటు, తన స్వంత డబ్బులు రూ 40,000 తో బస్ స్టాండ్ వద్ద పైపు లైన్ నిర్మాణం, గ్రామ దేవతలు రోడ్డుపై ఉండగా రూ 25000 స్వంత డబ్బులు, గ్రామస్థుల సహకారంతో గ్రామ దేవతలను యదావిధిగా నెలకొల్పారు. అంతే కాకుండా ఆపదలో ఉన్న వారికి నేనున్నానని సహాయం చేయడం, వందల కొద్ది సిఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరికి సహకారం, కళ్యాణ లక్ష్మీ చెక్కుల మంజూరులో గ్రామస్థులకు సహకారం, పెన్షన్ల మంజూరు, స్వంత డబ్బులతో బోర్ల రిపేర్ ఇలా చెప్పుకుంటూ పోతే అంతు లేని అభివృద్ధి చేసిన ఘనత ఎడ్ల సృజన సుశీన్ కు దక్కుతుంది. గ్రామాన్ని విశేష అభివృద్ధి చేసి చూపిన సృజన సుశీన్ గ్రామ అభివృద్ధిపై గల తపనతో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు. గతంలో సృజన సుశీన్ చేసిన అభివృద్ధి మరవని ఓటర్లు వారికి కేటాయించిన ఉంగరం గుర్తుకు ఆకర్షితుల వుతున్నారు. ఈ క్రమంలో గ్రామంలో చేపట్టిన ప్రచారంలో ఎడ్ల సృజన సుశీన్ గుర్తు ఉంగరానికి రోజురోజుకు ఆదరణ పెరిగిపోతుంది. ప్రత్యర్థుల ఎత్తులకు పైఎత్తులు వేస్తూ గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పరితపించే ఎడ్ల సృజన సుశీన్ సర్పంచ్ గా గెలవడం ఖాయమని గ్రామ పెద్దలు, యువతీ యువకులు, కొత్త ఓటర్లు అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు

## దివ్యాంగులకు క్రీడల పోటీలు

**సూర్య, సెంటినరీకాలనీ**



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఆదేశాల మేరకు 8వ కాలనీలోని సీఈఆర్ క్లబ్ లో దివ్యాంగ బాల బాలికలకు సింగరేణి సంస్థ ఆర్జీ-2 వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఓటు జీఎం మాలోత్ రాముడు మాట్లాడుతూ దివ్యాంగులకు ఉల్లాసం, ఉత్సాహం, ఆత్మస్థైర్యం కలిపించి నైపుణ్యం వెలికి తీయడం కోసమే ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్జీ-2 సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ పోటీలకు విచ్చేసిన దివ్యాంగులు అందరు ఐకమత్యంగా, ఆనందంగా పాల్గొనాలని, గెలిచినా, ఓడినా అందరు సమానమేనన్నారు. ఉత్సాహంగా పాల్గొన్న దివ్యాంగులందరికి బహుమతు లందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవిందర్, అధికార ప్రతినిధి అరవింద్ రావు(ఎజిఎం, పర్సనల్), డివైపిఎం వేణుగోపాల్, మనో చైతన్య నిర్వాహకులు కృష్ణ మోహన్, అధిక సంఖ్యలో దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**సూర్య, కోనరావుపేట**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కోనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలించి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సోమవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను సందర్శించారు.అక్కడి నుంచి నేరుగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులపై ఆరా తీశారు.

**- కొనుగోలు కేంద్రాల్లో..**

కోనరావుపేట మండలం మల్కపేట, కోనరావుపేట, నిజామాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లు, తరలింపు తదితర అంశాలపై ఆరా తీశారు. ఆయన వెంట తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్పెషల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య, బీర్పూర్**



బీర్పూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. అలాగే పశువుల కాపరులు వ్యవసాయ పనులకు ప్రజలు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు కోరుచున్నారు. పులి జన్నారం నుండి గోదావరి నదీ దాటి వచ్చిందని సమాచారం ఉన్నందున అటవీ శాఖ అధికారులు గోదావరి తీరప్రాంతాలలో అడవులలో గాలింపు చర్యలు చేపడుతున్నారు. బహిరంగ ప్రదేశాలలో అటవీ ప్రాంతాలలో ఎక్కడైనా పులిజాడ కనిపిస్తే వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించాలి అన్నారు. గాలింపు కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ గంగారం, బీట్ ఆఫీసర్ కిరణ్, శ్రీనివాస్, నవీన్ బేస్కాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**సూర్య, రుద్రంగి**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో నేపథ్యంలో రుద్రంగి మండల కేంద్రంలోని ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అధికారి మనోహర్ తనిఖీలు నిర్వహించగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకొని సీజ్ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై తనిఖీలు నిర్వహిస్తుండగా రుద్రంగి గ్రామానికి చెందిన వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా 4వేల విలువ గల మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అనుమతి లేకుండా అక్రమంగా మద్యం తరలించిన డబ్బులు తరలించిన వాటిని పట్టుకొని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## శ్రీ వరసిద్ది దేవాలయంలో మహాగణపతి హోమం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సంకష్టహర చతుర్థి పురస్కరించుకొని సిరిసిల్ల శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బి వై నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ వరసిద్ది వినాయక దేవాలయంలో సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని ఉదయం మహాగణపతి హోమము సాయంత్రం కుంకుమ పూజలు నిర్వహించారు.భక్తులు భారీగా తరలివచ్చి ఇట్టి పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవు.

**- చందుర్తి ఎస్ఐ రమేష్.**

**సూర్య, చందుర్తి**

గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఎవరిని ఉద్దేశించి అయినా వాట్సాప్ లో గాని సోషల్ మీడియాలో గాని అనుచిత వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్ఐ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వాట్సాప్ అలాగే సోషల్ మీడియాలకు సంబంధించిన ప్లాట్ ఫామ్ లు పోలీసు వారి పర్యవేక్షణలో ఉంటాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల ప్రజలు ఎన్నికలకు సహకరించి ఓటర్స్ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు.

## ఓపెన్ ఇంటర్ నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలకు మామిడిపల్లి గణేష్ ఎంపిక

**సూర్య, ధర్మపురి:**



2026 ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో జరగనున్న ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలకు మామిడిపల్లి గణేష్ ఎంపికైనట్లు కిక్ బాక్సింగ్ కోచ్ కస్తూరి ప్రవీణ్ తెలిపారు. ఈ నెల 6,7 తేదీల్లో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మండలంలోని తుమ్మెనాలకు చెందిన మామిడిపెల్లి గణేష్ గోల్డ్ మెడల్ సాధించినట్లు కస్తూరి ప్రవీణ్ తెలిపారు. సీనియర్ పాయింట్ ఫైట్ 50 కేజీల విభాగంలో గణేష్ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 4 నుండి 8 వరకు న్యూ ఢిల్లీలో జరుగనున్న ఓపెన్ ఇంటర్ నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలకు గణేష్ ఎంపికైనట్లు తెలిపారు. గణేష్ ను కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులుతో పాటు పలువురు అభినందించారు.

# నువ్వా....?....నేనా..?

## - గర్గుల్లో "త్రిముఖ" పోటీ.! - హెూరాహెూరిన ముగ్గురి అభ్యర్థుల ప్రచారం.!!

సూర్య కామారెడ్డి టౌన్.

కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది ముగ్గురికి ముగ్గురు హెూరాహెూరిన ప్రచార ముమ్మరం చేసి ఎవరు గెలుస్తారో ఎవరు నిలుస్తారో అసలు ఓటర్లకు కూడా అంచనా వేయలేని పరిస్థితుల్లో గ్రామంలో రాజకీయ ప్రచారం జోరు సాగుతున్నది, ఈ క్రమంలో మూడు పార్టీల నుండి ఒకరికి ఒకరు గట్టి పోటీలు ప్రచారంలో రువ్వడి చూపిస్తున్నారు. ఒకపక్క తాజా మాజీ సర్పంచి భార్య దివ్య మరో పక్క బీజేపీ అభ్యర్థి సుప్రియ, మరోపక్క జగదీష్ అమ్మ శోభ... ఒకరికొకరు ఏమాత్రం తీసుకోకుండా ఏ ఒక్కరూ గెలిచిన కొద్ది తేడాతో గెలిచే అవకాశం ఉన్నట్టు, ఎవరు గెలుస్తారని ముందే ఎవరు చెప్పలేని పరిస్థితుల్లో గర్గులు గ్రామంలో వాతావరణం నెలకొంది.










# మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల కోసం పటిష్టమైన బందోబస్తు చర్యలు

## - శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు 1384 మంది సిబ్బందితో బందోబస్తు...

## - పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి.

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు అన్ని రకాల పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి విడత బోధన్ డివిజన్ పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇట్టి సబ్ డివిజన్ పరిధిలో 11 మండలాలలో 1084 గ్రామపంచాయతీలు 1642 వార్డులలో 268 పోలింగ్ కేంద్రాలలో 2,61,210 మంది ఓటర్లు గలరు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ శాఖ పరంగా ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది ఇందుకుగాను సబ్ డివిజన్ పరిధిలోని ఎన్నికలు నిర్వహించే ప్రాంతాలలో మూడు చెక్ పోస్ట్



లను ( సాలూర , కండ్ గావ్, పోతంగల్ ) ఏర్పాటు చేసి నిర్విరామముగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. లిక్కర్ మొత్తం 361.46 లీటర్లు సీజీ చేయడం జరిగింది, వాటి విలువ దాదాపు 2,56,985/- గలదు. బోధన్ డివిజన్ పరిధిలో బైండోవర్ లు మొత్తము 183 మందిని సంబంధిత తహసీల్దారుల ముందు హాజరు పరిచి బైండోవర్ చేయడం జరిగిందన్నారు. బోధన్ డివిజన్ పరిధిలో ఈ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి వారిపై మూడు కేసుల నమోదు చేయడం జరిగింది . ఎడపల్లి , బోధన్ రూరల్ , కోటగిరి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగింది. సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 10 గన్ లైసెన్సు కలిగినటువంటి వారిని డిపాజిట్ చేయమని తెలియజేయగా ఆరుగురు డిపాజిట్ చేయడం జరిగింది. మిగతా నాలుగు గన్ లైసెన్సులు బ్యాంకులకు సంబంధించినవి గలవు. ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎక్కడ ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తగా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 1384 మందిని సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## - గంభీరావుపేటలో "కవాతు" నిర్వహించిన పోలీసులు

## - అవగాహన కల్పించిన సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి

సూర్య గంభీరావుపేట

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంట ప్రలోభాలకు గురికావద్దని, ఎన్నికల నియమావళిని పాటిం చాలని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి ప్రజలను కోరారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ పీజీ విద్యాలయం నుండి తెలంగాణ స్థూపం వరకు పోలీసులు సోమవారం 'కవాతు' నిర్వహించారు. కూడళ్లలో ప్రజలను సమీకరించి ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి డిఎస్పి నాగేంద్ర చారి మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామాల్లోని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకో వాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు





ప్రతి ఒక్కరూ పాటించా న్నారు. ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. ఎన్నికలకు బందోబస్తుకు వచ్చిన పోలిసులకు గ్రామాల ప్రజలు సహకరిం చాలన్నారు. ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, ఎన్నికల తర్వాత ప్రజలందరూ కలిసి, మెలిసి ఉండాలని కోరారు. ఎన్నికల నిబంధనలు పాటించక, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్, గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్, ముస్తాబాద్ ఎస్సై గణేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండోతో ఆత్మస్థైరం పెంపొందించుకోవచ్చు

## - రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో విద్యార్థులకు బంగారు పతకాలు

## - కనగర్తి ఉన్నత పాఠశాల హెచ్ఎం వినోద్ కుమార్

సూర్య కోనరావుపేట



తైక్వాండోతో విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పాటు క్రమశిక్షణ పెంపొందించు కోవచ్చని కనగర్తి జడ్పి ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు వినోద్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వేములవాడ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వీర కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో మండలంలోని కనగర్తి జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన శరణ్య,పల్లవి, వైష్ణవి, రుచిత,వర్ష,నిత్య,రేష్మ,వైష్ణవి, నక్షత్ర,రచన విద్యార్థులు కుమిటి విభాగంలో 10 బంగారు పతకాలు సాధించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. బాలికలు తైక్వాండో నేర్చుకోవడంతో మానసిక దృఢత్వంతో పాటు తెగింపు వస్తుందన్నారు.అనంతరం విద్యార్థులను శాలువాతోని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్ ఎం.శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఏ. కనకయ్య, శ్రీనివాస్ విద్యార్థులు ఉన్నారు.

# కరాటే పోటీల్లో స్కైస్కూల్ విద్యార్థి ప్రతిభ

## - బంగారు పతకం కైవసం

సూర్య, వేములవాడ



జగిత్యాల జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో కుమిటీ (ఫైటింగ్) సీనియర్ విభాగంలో స్కై స్కూల్ విద్యార్థి వావిలాల అఖిల్ ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా స్కైస్కూల్ కరస్పాండెంట్ ఆసరి మహేష్ అఖిల్ ను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రాంగణంలో అఖిల్ ను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో మరింత రాణించి, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జమున, ఉపాధ్యాయులు అర్చన, సూపర్వైజర్ రాము తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయ అభివృద్ధిపై అధికారుల సమీక్ష

సూర్య, వేములవాడ



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయం రాజగోపురాల మార్కింగ్ పనులను సోమవారం నిర్వహించారు. ఈ పనుల కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నుండి ప్రత్యేక బృందం వేములవాడకు చేరుకుంది.శ్రీ బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధిలో భాగంగా రాజగోపుర నిర్మాణానికి సంబంధించిన మార్కింగ్, నిర్మాణ పద్ధతులు, విస్తీర్ణం, శిల్పకళా ప్రమాణాల పరిశీలన వంటి అంశాలను అధికారులు సమీక్షించారు.ఈ కార్యక్రమంలో స్థపతి వల్లి నాయగం,ఈఈఎస్ఈ దుర్గా ప్రసాద్, ఆలయ ఈవో ఎల్ రమాదేవి, ఈఈ రాజేష్,డీఈ రఘునందన్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# అనంతపల్లి లో అక్రమ మద్యం పట్టివేత..

# కేసు నమోదు చేసిన ఎస్ఐ..

సూర్య బోయినపల్లి..



మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన పర్శ వేణుకుమార్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా మద్యం నిల్వ ఉంచుతున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు, బోయినపల్లి ఎస్ఐ రమకాంత్ సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు. తనిఖీలో రూ. 4,400/- విలువ గల అక్రమ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ మద్యాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, అక్రమ మద్యం నిల్వ చేసిన వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ రమకాంత్ తెలిపారు.